మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 7 సెప్టెంబరు 2024 పేజీలు 8

# హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పోతులమడుగు- గోపన్ పల్లి గ్రామాల మధ్య ఉన్నవాగు పొంగి ప్రవహిస్తున్నందున ప్రజలు ప్రమాదానికి గురికాకుండా తక్షణమే ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె పోతుల మడుగు- గోపన్ పల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగును తనిఖీ చేశారు.ఇంకా వాగు పొంగి ప్రవహిస్తున్న దృష్ట్యా ఇరువైపులా ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎర్రని గుడ్డతో జెండాలను ఏర్పాటు చేసి బ్యారేకేడ్లు సైతం ఏర్పాటు చేయాలన్నారు .ప్రజలు జాగ్రత్తలు తీసుకునే విధంగా రెండు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరు వాగుని దాటే ప్రయత్నం చేయకుండా చూడాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఫోతులమడుగులో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలతో ఆమె ముఖాముఖి మాట్లాడుతూ ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన ఎలా చేస్తున్నది పరిశీలించారు. తప్పనిసరిగా బిఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను సేకరించి అప్లోడ్ చేయాలని



ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న సామాగ్రిని, ప్రత్యేకంగా ఫాగింగ్ , స్ప్రేయింగ్ మిషన్లు, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ , ఇతర సామాగ్రిని పరిశీలించారు .వర్షాలు తగ్గినప్పటికీ పారిశుధ్య సమస్యలు తలెత్తే ఆస్కారం ఉన్నందున, గ్రామంలో ఇంకా పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, అంతేకాక డ్రైన్లను,రహదారులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని, నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫాగింగ్ కార్యక్రమాలతో పాటు, స్ప్రేయింగ్ చేయాలని ఆదేశించారు. అమిస్తాపూర్ వద్ద ఉన్న చెరువునీరు ఎక్కువై ప్రవహిస్తుండగా నీరు వెళ్లే దారిని కొందరు ఆక్రమించగా దానిని పరిశీలించి ఆక్రమణను తొలగింపజేశారు. చెరువును ఎవరు ఆక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజు,ఇరిగేషన్ అధికారులు, ఆర్ఐ బాలు,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

# మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సహకరించడానికి మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి గణపతి విగ్రహాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు నీటి వనరులను కలుషితం చేయడమే కాకుండా, వాటిని నదుల్లో, సరస్సుల్లో మరియు చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల, అక్కడి జీవ వైవిధ్యానికి కూడా నష్టం జరుగుతుందని అన్నారు. కాగా, మట్టి గణపతి విగ్రహాలు సహజంగా కరిగి పోతూ, పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించవని పేర్కొన్నారు. పట్టణాలతో పాటు గ్రామాలలో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మట్టి గణపతులు గద్వాల్ కు 1000, అయిజ కు 500 , అలంపూర్ కు 250, వడ్డేపల్లి 250 విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, గణేష్ చతుర్థి పర్యావరణహిత పండుగగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగా రావు, శ్రీనివాసులు, ఏఓ వీర భద్రప, ఈడీ ఎస్సీ రమేష్ బాబు, డీఎం విమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిల బడిలో అవస్థలు

**- వర్షాలకు ఎప్పుడు కూలుతుందో తెలియదు. - భయాందోళనలో విద్యార్థులు.**
**- ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు. - పట్టించుకోని అధికారులు**







**కృష్ణ మేజర్ న్యూస్ :** బంగారు భవిష్యత్తు పొందాలంటే ఉన్నతమైన విద్యతోనే సాధ్యం అందుకు మొదటి మెట్టు పాఠశాలలు కార్పొరేట్ దీటుగా వసతులు కల్పిస్తామంటూ ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. ఉన్న పాఠశాలలు ఎప్పుడూ వర్షాలకు కూలిపోతాయో చెప్పలేని విధంగా ఉన్నాయి. చలిచాలని గదులు ప్రమాదకర పరిస్థితిలో విద్య బోధన సాగడం విచారకరం. శిథిలమైన బడిలో విద్యార్థులు అవస్థలు పడుతూన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. తరగతి గదిలో విద్యార్థులు కూర్చోవడానికి భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో నాలుగు గదులు ఉన్నాయి.అందులో పూర్తిగా 3 గదులు శిథిలవస్థకు చేరుకున్ని పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించే బియ్యం స్లాబ్ నుంచి నీరు కారి పూర్తిగా తడిసిపోయాయి.ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 62 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తరగతి గదులు ఎప్పుడు కూలిపోతుందో అని ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కారణంగా స్లాబ్ పై నుంచి వర్షం నీరు కారుతూ పెచ్చులు ఊడిపడడంతో శుక్రవారం నిర్వహించాల్సిన పాఠశాలను డిఇఓ ఆదేశాల మేరకు సెలవు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ తాయప్ప తెలిపారు. ఈ గదిలో పాఠాలు కొనసాగిస్తే విద్యార్థులకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉందని విద్యార్థి తలిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు ఇతర గదులు ఏర్పాటు చేసి విద్య బోధన కొనసాగించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన గ్రామస్తులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం పిఎస్ వెంకటాపూర్ నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మోహన్ గౌడ్ ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎస్ మోహన్ గౌడ్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో టీచర్ గా నియమించబడినాడు. సెప్టెంబర్ 5న టీచర్స్ డే రోజు వనపర్తి జిల్లాలో మంత్రి కృష్ణారావు ,ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీఈఓ గోవిందరాజు , ఎంఈఓ జయరాములు ఘనంగా సన్మానించారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ ని ఆయన మిత్రబృందం ఘనంగా సన్మానించారు.ఈ జిల్లా స్థాయి అవార్డు రావడం వెంకటాపూర్ గ్రామానికి చాలా గర్వంగా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు , పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. సన్మానించిన గ్రామ పెద్దలకు మోహన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి మేఘన్న ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన పామిటి మన్నేమ్మ అకాలంగా గురువారం రోజు మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామనాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి , మేఘనాథం గౌడ్ , నరేష్ కుమార్ రెడ్డి , లక్ష్మణ్ సాగర్ , పెద్దోళ్ల నరసింహ పెద్ద మాసయ్య చిన్న మాసయ్య చాపల నరసింహులు , చంద్రయ్య మరియు శ్రీను తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన రాజేంద్రప్రసాద్





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి తండ్రి గురువారం మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ మధుసూదన్ రెడ్డి నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంపురం సహదేవుడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల విడ్కోలు సమావేశం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాన్ కుర్తి జీపీఎస్ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జిల్లా తపాస్ అధ్యక్షుడు షేర్ కృష్ణ రెడ్డి , జిల్లా పరిషత్ పాఠ శల హెడ్మాస్టర్ అన్నపూర్ణ లు అదే పాఠశాలలో గత కొంత కాలం పనిచేసి శుక్రవారం బదిలీపై వెళ్తున్న పావని శ్రీనివాస్ రావులను శాలువ కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని , కంసాన్ పల్లి గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారతకై మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళా సాధికారత కేంద్రం జండర్ స్పెషలిస్ట్ నరసింహా అన్నారు. మహిళలు మరియు బాలికలు లైంగిక, శారిరక, మనసిక, గృహ హింస, మరేదైనా హింసకు గురి అయినట్లు అయితే వారికి రక్షణగా సఖి కేంద్రం నారాయణపేటలో ఉంది. 24 గంటలు మీకు అందుబాటులో ఉంటుందన్నారుబేటి బచావో బేటి పడావో పథకం గురించి. అమ్మాయిలను చదించలన్నారు చిన్న వయస్సు లో వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి. గ్రామంలో ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా 1098 ఫోన్ చేయాలనీ చూచించారు. జాతీయ ఉపాధి హామి పథకం పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది. జిల్లా అంబుడ్స్ పర్సన్ నాగి రెడ్డి గారు పాల్గోనడం జరిగింది. పనుల వివరాలు అడిట్ చేసిన వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జగన్ మోహన్, మాజీ సర్పంచ్, అశా వర్కర్లు, ఫిల్డ్ అసిస్టేంట్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కే లో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికై విద్యార్థులు



**మాగనూరు మేజర్ న్యూస్..** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలము ఆధ్వర్యంలో ఈనెల 6న మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాల సబ్ జూనియర్స్ బాలికలకు రోడ్డు స్పీడ్ రెండు కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలు నిర్వహించి కె. శృతి, ఎం. లావణ్య ప్రథమ ,ద్వితీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి కే లో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్స్ మధుసుధన్ తెలిపారు .రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 14 నుండి 15 వరకు నిజామాబాద్ లో జరుగు రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలో పాల్గొంటారని మధుసుధన్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం శాలువా, మెడల్స్ అందజేసి సన్మానించి అభినందించారు . సైకిలింగ్ పోటీల నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలమును పాఠశాల వారు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వరి, కరస్పాండెంట్ మధుసుధన్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి తాకిడికి కొట్టుకపోయిన మదనాపురం ఊక చెట్టు వాగు వంతెన

### - వారం రోజుల నుంచి నిలిచిపోయిన రాకపోకలు



**మదనాపురం , మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో గల ఊక చెట్టు వంతెన గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సరళసాగర్ సైఫాన్లు ఓపెన్ కావడంతో, కానాయపల్లి శంకర సముద్రం గేట్లు ఎత్తడం వల్ల నీటి తాకిడి ఎక్కువై మదనాపురం ఊక చెట్టు వాగు వంతెన తెగి పోయి మదనాపురం, ఆత్మకూరు వెళ్లే బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి . గత సంవత్సరం ఇదే తరహాలో భారీ వర్షాలకు మదనాపురం ఊక చెట్టు వాగులో నలుగురు వ్యక్తులు నీటిలో కొట్టుకుపోయి చనిపోయారు. ప్రభుత్వాలు మారినా ఊక చెట్టు వాగు బ్రిడ్జి పనులు పూర్తి కావడం లేదు. నాలుగు సార్లు టెండర్లు వేస్తే కమిషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు వదిలి వెళ్లిపోయారు. సంవత్సరాలు గడుస్తున్న బ్రిడ్జి పనులు మాత్రం నత్త నడక నడుస్తున్నాయి. ఇప్పుడు ఉన్న రోడ్డు వంతెన కూడా తెగిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . ఎమర్జెన్సీ హాస్పిటల్ కు వెళ్లాలంటే అంబులెన్స్ రాని పరిస్థితి ఏర్పడింది. మదనాపూర్ నుండి ఆత్మకూరు మీదుగా రాయచూర్ వెళ్లే వాహనాలకు ప్రధాన రహదారిగా ఊకచెట్టు వాగు ఉండేది. ఇకనైనా ప్రభుత్వం త్వరగా మదనాపురం ఊక చెట్టు వాగు బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శాంతి యుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### -నారాయణ పేట సిఐ శివ శంకర్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టిసమావేశానికి ముఖ్య అతిథులుగా పేట సిఐ శివశంకర్ హాజరై ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీలను ఉదేశించి అయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను గ్రామలలో కలిసి మెలిసి వర్గ విభేదాలు లేకుండ సామరస్యంగా జరుపుకోవలాన్నారు ప్రతి ఒక్కరూ గణేష్ మండ పల విషయంలో యాప్ లో అప్ నమోదు చేసుకోవాలన్నారు ఆయా గ్రామాలలో ఎలాంటి అల్లర్లు లేకుండ ఘర్షణలకు తవ్వివ్వకుండ అందరి సహకారంతో నిమజ్జనోత్సవాలు జరుకోవాలని చూచించారు కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజు కానిస్టేబుల్ మోనప్ప, రాఘవేందర్ మండలా నాయకులు మాజీ ఎంపిపి బక్క నరసప్ప సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను దామరగిద్ద మండల తహసీల్దార్ జయ రాములు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్, అసెంబ్లీ నాయకులు గజలప్ప, సంద కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా కనిమెట్టలో కాళిమాత పండుగ వేడుకలు



**మదనాపురం (కొత్తకోట ), మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల కేంద్రంలో కనిమెట గ్రామంలో కాళీమాత పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళీ మాత కు అభిషేకంతో పాటు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ ,వాకిటి బాలరాజు , గ్రామ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ , నాయకులు ప్రభాకర్ రెడ్డి , కృపాకర్ రెడ్డి , కావలి రమేష్ , మన్యంకొండ , సంజీవ చారి, వాకిటి పరశురాం, సురేష్ యాదవ్ , సురేందర్ , జమ్ములన్న, శ్రీనివాస్ రెడ్డి , గ్రామ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయున్ని సన్మాంచిన డీఈఓ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మొగల్ మడక ప్రాథమిక పాఠశాలలోఉత్తమ ఉపాధ్యాయుడు భీమప్ప విధులు నిర్వహిస్తూ అతి తక్కువ కాలంలో ప్రజల మన్ననలు పొంది ఉపాధ్యాయ వృతికి మంచి పేరు తెచ్చి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వకారణమన్నారు ఇలానే ఇక ముందు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు మంచి చదువును అందించి ఉమ్మడి జిల్లాలోనే మంచి పేరు తీసుకొస్తామన్నారు.

# పేద ప్రజలకు అండగా గూడూషా చేయూత

**- 4 కుటుంబాలకు కవర్లు, నిత్యావసర సరుకులు అందజేత**



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో కొన్నూరు గ్రామంలో అకాల వర్షాలకు బాధిత కుటుంబాలకు ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో గూడూషా తన సొంత ఖర్చులతో రూ. 30 వేల విలువ గల నిత్యావసర సరుకులు, టార్పలిన్ కవర్లను గుడిబండ్ల రాములు, రామకృష్ణ, ఎరుకలి ఎల్లమ్మ, ఎరుకలి వెంకటేశ్వరమ్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు, ప్రెసిడెంట్ కృష్ణయ్య, జనరల్ సెక్రెటరీ అశోక్ , కురుమన్న , మురళి , కిరణ్, బాలేమియా, శాలిమియా , పెంటన్న,రతన్ లాల్, నరసింహ, రాము, ఖాజా, చోటే మియా , ఆశన్న, వెంకటన్న, భాస్కర్ , మహేష్ , కృపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జెల్లి నుండి నేరేడగం వరకు రోడ్డు మరమ్మతులు వెంటనే చేయండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పాలి వెంకటేష్**



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉజ్జల్లి గ్రామానికి నేరడగం గ్రామానికి మధ్యలో చాలా రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు మార్గమధ్యంలో రోడ్డు గుంతలు గుంతలుగా మారి దీనస్థితిలో ఉన్నది నిండు గర్భిణీలు ఉజ్జేల్లి నుండి మక్తల్ కు వెళ్లాలంటే వారి బాధ చెప్పలేని పరిస్థితిలో ఉన్నది కావున అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పాలి వెంకటేష్ ఓ ప్రకటనలు తెలిపారు.

# పోషణ్ మా పోస్టర్ ఆవిష్కరణ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఓ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ మా 2024 పోస్టర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తో కలిసి ఇంచార్జ్ డీడబ్ల్యూఓ జయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోషణ్ మాసం గా నిర్వహించడం జరుగుతుందని, నేటి సుపోషిత కిషోర బాలికలే రేపటి శక్తి వంతమైన మహిళలు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ వెంకటమ్మ, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది, ఉమెన్ హబ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- ఎస్సై కురుమయ్య**



**నర్వ మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా ఎస్సై కురుమయ్య నర్వ మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్ఠించుకొని భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎస్సై కోరారు. విగ్నేశ్వరుని కృపతో విఘ్నాలన్ని తొలగి, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను ఆనందోత్సాహలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై కురుమయ్య సూచించారు.

# ప్రజలంత కులమతాలకతీతంగా పండగలు జరుపుకోవాలి

**- జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మక్తల్ లో పర్యటించారు. ముందుగా పోలీస్ స్టేషన్ నుండి గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్ మార్గాన్ని పరిశీలించారు. గణేష్ లు వెళ్లే రూట్ మార్గంలో కరెంట్ వైర్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. వాహనాలు రోడ్డు పై వెళ్లడానికి మార్గాన్ని క్లియర్గా ఉంచుకోవాలని ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు ప్రార్థన మందిరాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డుపై గుంతలు ఉన్న దగ్గర ప్యాచ్ వర్క్ చేయించాలని చెప్పారు. అనంతరం వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే మినీ ట్యాంక్ బండ్ ను యస్.పి పరిశీలించారు. ట్యాంక్ బండ్ పరిసరాలను క్లీన్ గా ఉంచాలని, ట్యాంక్ బండ్ దగ్గర బారికెట్స్ ఏర్పడుతోపాటు గణేష్ విగ్రహాలు వేయడానికి క్రేన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పత్రిక సమావేశంలో యస్.పి మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగ రెండు ఒకేసారి రావడం వల్ల ప్రజలంత శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలని మతసామరస్యాన్ని చాటాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని యస్.పి తెలిపారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసేవారు పోలీసు పోర్టల్ లో పేర్లు తప్పక నమోదు చేసుకోవాలని, అలా నమోదు చేసుకోవడం వల్ల వాటిని జియో టాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని యస్.పి తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని యస్.పి తెలిపారు. పండుగల సందర్భంగా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని యస్.పి కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ లు చంద్రశేఖర్, రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, తహశీల్దార్, యంపీడీవో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం



**నారాయణపేట మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కలిసికట్టుగా కృషి చేద్దామని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీహంస వాహిని ఉన్నత పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులు శుక్రవారం ఏకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేశారు. సొంతంగా సేకరించిన వివిధ రకాలైన వస్తువులతో పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా లంబోదరుడి ప్రతిమలకు చక్కటి రూపం పోశారు. మట్టి, పసుపు, కూరగాయలు, పండ్లు, ఆకులు, డ్రై ఫ్రూట్స్ వంటి వాటిని ఉపయోగించి ఏకదంతుడి రూపాన్ని సిద్ధం చేశారు. చక్కటి ప్రతిమలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులను అందించారు. అంతకుముందు బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాల ప్రారంభ అవశ్యకతను తెలియజేస్తూ వ్యాసరచన పోటీలు, గణనాధుని చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలను అభినందించి బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, సౌజన్య, నమ్రత, అఖిల, అనిత, ఉదయ్ పాల్గొన్నారు.

# నీటి ప్రవాహంలో చిక్కుకున్న బులేరా బండి ... ఆదుకున్న గ్రామస్తులు.....



**- ఎటు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాం ఎమ్మెల్యే సార్....**

**- వంతెనను నిర్మించి ఇబ్బందినీ తొలగించండి.....**

**- సిపూర్ గ్రామస్తులు....**

**నర్వ మేజర్ న్యూస్:** గురువారం రాత్రి కురిసి భారీ వర్షానికి సిపూర్ నుండి కల్వాల్ మధ్యలో ఉన్న వాగు నీటి ప్రవాహం భారీ మోతాదున ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. రోజు మాదిరి పందులకు ఆహారం తీసుకెళుతున్న బొలెరో బండి వాహనం నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వాగులో మధ్యలో ఇరుక్క పోవడం జరిగింది. వరద ప్రవాహంలో చిక్కుకున్న బులెరా బండిని అక్కడ చూస్తున్నటువంటి సిపూరు గ్రామ ప్రజలు ట్రక్టర్ సహాయంతో బులెరా బండి కి తాడు కట్టి బయటికి లాగడం జరిగింది. బ్రిడ్జి తక్కువ ఎత్తులో ఉన్నందువలన కురిసిన భారీ వర్షాలకు విపరీతమైన వరదరావడం వలన ఎటు వెళ్లలేని పరిస్థితి ఉందని తెలిపారు. అటు భూత్పూర్ రిజర్వాయర్ నుండి వచ్చే వరద నీరు, మరియు రాయికోడు చెరువు నుండి వచ్చే వరద నీరు, మరియు కల్వాల్ చెరువు నుండి వచ్చే అలుగునీళ్లు అన్నీ కలిసి పోవడం వలన రాకపోకలకు వారం రోజుల నుంచి ఇబ్బందిగా మారిందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పోవడానికి వీలు కావడం లేదు ఒకవేళ రాయకోడ్ మీద వెళ్దాద మనుకున్న బ్రిడ్జి కింద నీళ్లు ఎక్కువ ప్రవహిస్తుండడం వలన అక్కడ కూడా పోవడానికి వీలు కావడం లేదు కావున ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవ తీసుకొని సిపూర్ కల్వాల్ మధ్యలో ఉన్న వాగు బ్రిడ్జిని ఎత్తులో నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగిస్తారని ఆశిస్తున్నామని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# గురుకులాల్లో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను కొనసాగించాలి

**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేత...**



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను తొలగించడం సరికాదని... తమను కొనసాగించాలని కోరుతూ... ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అంకిత భావంతో పనిచేస్తున్నామని.. తమ పైన ఎలాంటి ఆరోపణలు లేనప్పటికి ఎటువంటి కారణం చూపకుండా ఒక్కసారిగా తొలగించడం బాధాకరమని వాపోయారు. సొసైటికీ మంచి పేరు తేవడానికి.. మంచి ఉత్తీర్ణత శాతం తీసుకు రావడానికి ప్రతి ఒక్కరం కష్టపడి పని చేశామని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటనే స్పందించి సెక్రటరీకి ఫోన్ చేసి పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను కొనసాగించాలని సూచించారు. పార్ట్ టైమ్ ఉపాధ్యాయులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో నారాయణపేట జిల్లా పార్ట్ టైమ్ లెక్చరర్ , ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బి.వెంకటేష్ ,ఉపాధ్యక్షులు భవాని,ఆంజనేయులు, నవీన్, శ్రీనివాస్, జిల్లాలోని అన్ని ప్రాంత ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మట్టి వినాయకులను పూజిద్దాం...పర్యావరణాన్ని రక్షిద్దాం -రఘువీర్

**- మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో భక్తులకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణం దెబ్బ తినడంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. పర్యావరణ లోపంతో ప్రజలకు తీవ్రమైన వ్యాధులు ప్రభాలుతున్నాయని, ప్రకృతి దెబ్బతింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్,రసాయనాలతో ముప్పు ఉందని హెచ్చరించారు. హిందువులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే గణేష్ ఉత్సవాల్లో రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించకుండా మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కొంతవరకైనా కాపాడుదామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనమందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మున్సిపాలిటీలో శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులుగా సమయం షమీం మరియు రాములు, ఖాదర్, జీవనజ్యోతి లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కో -ఆప్షన్ సభ్యులతో కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులను శాలువాతో పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ, కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అచ్చంపేటలో హైడ్రా - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో త్వరలోనే హైడ్రా తీసుకువస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మరియు కౌన్సిలర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంటలు, చెరువులు, నాళాలు రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసిన కబ్జాదారుల విషయంలో ఊరుకునే పరిసక్తే లేదని అన్నారు. అచ్చంపేట పట్టణంలో దాదాపు 9 చెరువులు ఉండాలని,ఇప్పుడు వాటి జాడేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలోనే అక్రమ కట్టడాలపై హైడ్రాన్ ఉపయోగిస్తామని చెప్పారు.

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ పట్టణ కమిటీ ఎన్నిక....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అఖిలభారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండోజు గంగాధర్ సమక్షంలో పంచదాయిలు, విశ్వకర్మల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో కల్వకుర్తి పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మంథోజు యాదగిరిచారి, అధ్యక్షులుగా ఎం, శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శ్రీధర్, ఉపాధ్యక్షులుగా మన్మాదాచారి, మంతోజు వెంకటేశ్వర్లు, చెన్నారం వెంకటాచారి, దాసోజు వేణుగోపాల్, కార్యదర్శులుగా గన్నోజు మల్లేశం, గంగోజు, విజేందర్, విక్రమ్, ముత్యాల మాధవాచారి, గంగోజూ నరసింహ చారి, టి, జీవబ్రహ్మం చారి గారు ప్రచార కార్యదర్శిగా బిక్షపతి, కోశాధికారిగా ఆర్, హరీష్ తదితరులు ఎన్నుకున్నారు, సంఘ సమస్యలు, బలోపేతం కోసం పనిచేయాలని గంగాధర్ సూచించారు, ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## వంద శాతం పన్నులు వసూలు చేయాలి....
## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్.....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శుక్రవారం పురపాల సంఘ కార్యాలయంలో నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ షేక్ కార్యాలయ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు, ఆస్తి పన్ను, మంచినీటి కుళాయి పన్ను, తదితర పన్నులను వసూలు చేయాలని సూచనలు చేశారు, అదేవిధంగా నూతన భవన నిర్మాణం చేసుకునేవారు పురపాలక సంఘ కార్యాలయం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే భవన నిర్మాణాలు చేపట్టాలని కోరారు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, ఈ సమావేశంలో మేనేజర్ రాజకుమారి నోరి, సీనియర్ అకౌంటెంట్ హిమబిందు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బంగ్లాలో హిందూ టీచర్లపై దాడులు ఆపాలి



**నారాయణ పేట మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందూ టీచర్లపై దాడులు చేసి వారిని బలవంతంగా ఉద్యోగాలకు రాజీనామా చేయించేటి వారిపై కఠిన చర్యలు తీసుకొని హిందూ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించుటకు విదేశాంగ శాఖ కృషి చేయాలని ప్రయివేటు ఉపాధ్యాయులు హెచ్.నర్సింహా, సురేందర్ గౌడ్, రాధకిషన్,శివ తదితరులు విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత మైనార్టీలకు రక్షణ కరువైంది అని అన్నారు.వెంటనే అక్కడి ప్రభుత్వం మైనార్టీలను అన్ని రకాలుగా అదుకొని వారికి స్వేచ్ఛగా జీవించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసిన కోరారు.

## మాతృభూమి రుణం తీర్చుకోవడానికి సామాజిక సేవ

### - తెలంగాణలో ఆదివాసుల విద్యాభ్యున్నతికై చేయూత
### - నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు







**లింగాల,మేజర్ న్యూస్: :** పుట్టిన గడ్డపై మమకారంతో మాతృభూమి రుణం తీర్చుకోవడానికి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు తెలిపారు. నల్లమల ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని రాయవరం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉల్లంగోండ్ల రాజు హైదరాబాదులో వ్యాపారాలను నిర్వహిస్తూనే సేవా దృక్పథంతో తన తల్లిదండ్రులైన ఉల్లంగోండ్ల ఎల్లమ్మ, నరసింహ్మా జ్ఞాపకార్థం సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలను చేపడుతూ అంచలంచెలుగా ఎదిగి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధ్యతలను నిర్వర్తిస్తునే తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవానిరతితో అభివృద్ధి పనులకు చేయూత అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వగ్రామమైన రాయవరం గ్రామానికి వెళ్లె ప్రధాన రహదారిపై తాను పది లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ముఖద్వారం శుక్రవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని అన్నారు.అన్ని రంగాలలో రాణించాలంటే విద్య ఆయుధమని అన్నారు. అభివృద్ధికి అడ్డంకిగా మారిన నిరక్షరాస్యత రూపుమాపణమే లక్ష్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు చదువు ఆవశ్యకత గుర్తెరిగె విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.సమాజిక రుగ్మతల నిర్మూలన విద్య తోనే సాధ్యమని తెలియజేస్తూ ఆదివాసి బిడ్డల ఉన్నతి కోసం శ్రమిస్తున్నట్ల తెలిపారు. అనాధాశ్రయాలు, వృద్ధాశ్రమాల నిర్వహణకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న పేదలకు బట్టలు, నిత్యవసర వస్తువులు దుప్పట్లు తోపాటు ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నిలుస్తున్నట్లు తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆకాంక్షతో తాను పుట్టి పెరిగిన ప్రాంత అభివృద్ధి పనులు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల కోరిక మీదకు ఇటీవలనే పాతారాయవరం గ్రామంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి 2 లక్షల 55 వేల రూపాయలు వ్యయంతో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి చేయుత అందించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మండలంలో సేవా కార్యక్రమాలు విస్తృత పరిచి బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటు అందిస్తూ నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందించనున్నట్లు తెలిపారు. ఆదివాసి ప్రజానీకానికి చైతన్య పరుస్తూ,ఆదివాసి బిడ్డల ఆకాంక్షలను తీర్చుతున్న ఉల్లంగోండ్ల రాజును పలు సంస్థలు, కులసంఘాలు గ్రామస్తులు సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలవుతున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై ప్రజలకు మరింత విస్తృత ప్రజాసేవ చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరి డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో అభివృద్ధి పనుల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

### - సీజనల్ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ అల్లె శ్రీనివాసులు
### - గ్రామాలలో వైద్య శిబిరాలు
### - ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించిన వైద్య అధికారులు



**లింగాల, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, సీజనల్ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రపెంట, శ్రీరంగాపురం, పద్మన్నపల్లి, చెన్నంపల్లి, లింగాల గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించారు. జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశీలించి కాలనీవాసులకు తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రభలుతాయని కాబట్టి వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ గ్రామాలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. తడి, పొడి చెత్త సేకరించే గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడుతూ త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరమవుతాయని అన్నారు. వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు వివిధ రకాల వ్యాధుల వాటి లక్షణాలు అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, లింగాల ప్రభుత్వ వైద్యాధికారి శివశంకర్,వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి వరి మిర్చి తదితర పంటలు నీట మునిగి రైతాంగం చాలా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కోరుతూ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వివిధ రకాల పంటలు నీట మునగడంతో నీటము నీల పంటలను పరిశీలించడం జరిగిందని ఇదే గాక పొలాల్లో ఇట్ల పెట్టడమే వరి కట్టలు తెగి పొలాల్లోకి ఇసుక మట్టలు రావడం వరి వరి ఇసుక మట్టలో కూడుకుపోవడం చాలా గ్రామాల్లో లింకు రోడ్లు తెగిపోయి పరిస్థితులు మారాయని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రజలు అనేక అనారోగ్య సమస్యల గురవుతున్నారని వైద్య సిబ్బందిని గ్రామాలకు పంపించి అంటురోగాల బారిన పడకుండా ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అనంతరం ఇటీవల సర్వే చేసిన అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్. సీనియర్ నాయకులు విజయ్ గౌడు గో పాసు లక్ష్మణ్. జగదీష్ చిట్టయ్య నాగయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లలో ఘనంగా పౌష్టిక వారోత్సవాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** పౌష్టికి వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ అంగన్వాడి సెంటర్లతోపాటు మండల పరిధిలోని ఖానాపూర్ అంగన్వాడి సెంటర్లో పౌష్టిక వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులను గర్భవతులను బాలింతలను సమావేశపరిచి పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు అంగన్వాడీ సెంటర్లలో పంపిణీ చేసే బాలామృతం లో ఎన్నో పోషక విలువలు గల పదార్థాలు ఉన్నాయని వాటిని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని అన్నారు ఆరు నెలల చిన్నారులు కు బాలామృతం తినిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి సుమతి మంగమ్మ తిరుపతమ్మ పద్మ తదితరులున్నారు.

## పాఠశాల విద్యార్థులకు అవగాహన, గ్రామాలలో వైద్య శిబిరాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్రాములు రోజమ్మ హెల్త్ అసిస్టెంట్ మేషక్ ఏఎన్ఎంలు శకుంతల పద్మ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశ కార్యకర్తలు డ్రై డే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలతో పాటు ఫీవర్ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలను నిర్వహించి రోగులకు కావలసిన మందులను పంపిణీ చేయడం జరిగిందని సిహెచ్ఓ సుధాకర్ తెలిపారు.

## స్పీడ్ సైక్లింగ్ పోటీలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడేబల్లూర్ మెరి మెమోరియల్ పాఠశాలలో రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి గోపాలం ఆధ్వర్యంలో శుక్రవారం బాలికలకు రెండు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం ఈ పోటీలు త్రివేణి, సింధు ,పల్లవి ,ఆల్ ప్రియ బేగం గెలు గెలు పొందడంతో మెడల్స్ అందించి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈనెల 14, 15 తేదీలలో నిజామాబాదులో జరుగు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో బాలికలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జగ్గారెడ్డి,ప్రిన్సిపల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల సిబ్బంది వెంకటేష్, జగ్గారెడ్డి లపీటి రాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై ఇంటింటి సర్వే



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలో ఓటరు జాబితా పై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు .శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కృష్ణయ్య ఓటర్ జాబితా పై ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు.ఓటరు జాబితాలో ఓటరు మరణించారా లేక వలస వెళ్లారా, ఒక వార్డు నుంచి మరో వార్డులో నివాసం ఉంటున్నారా, తదితర అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సర్వే 16 తేదీలోపు పూర్తి చేసి అట్టి ఓటరు జాబితాను ఆయా గ్రామాల సచివాలయంలో నోటీసు బోర్డులపై అంటిస్తామని ఆయన తెలిపారు.ఈ సర్వేలో ఆర్ ఐ శశి కిరణ్, బి ఎల్ వో కృష్ణవేణి ఉన్నారు.

### న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిని సన్మానించిన ఆర్యవైశ్యులు



**ఆలంపూర్ మేజర్ న్యూస్** :అలంపూర్ వాసవి నిత్యాన్న సత్రం , పట్టన ఆర్య వైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యం లో శుక్రవారం లంపూర్లోని వాసవి నిత్యాన్న సత్రంలోని టి జీ వెంకటేష్ ప్రాంగణంలో అలంపూర్ న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యకులు మలిపెద్ది సురేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో అలంపూర్ ఆలయాల మాజీ చైర్మన్ న్యాయవాది నారాయణ రెడ్డి , న్యాయవాదులు నాగరాజు యాదవ్ , గవ్వల శ్రీనివాసులు , తిమ్మారెడ్డి , ఆంజనేయులు , గజేందర్ గౌడ్ , లక్ష్మణ్ మరియు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఇస్కాల రవి ప్రకాష్ , టిఆర్ ఎస్ పట్టన అధ్యక్షుడు అలంపూర్ ఆలయాల మాజీ ధర్మ కర్త వేంకటరామయ్య శెట్టి , వాసవి నిత్యాన్న సత్రం అధ్యక్ష కార్యదర్శులు చిల్కూర్ రమేష్ గుప్త , నాగరాజు , నిత్యాన్న సత్రం వ్యవస్థాపకులు జూటూరు బాలస్వామి , సభ్యులు వేణుగోపాల్ , కృష్ణ మూర్తి , కుమార్ తదితరులు పాలొగొన్నారు , ఈ సందర్భంగ వెంకట్రామయ్య శెట్టి మాట్లాడుతూ అలంపూర్ న్యాయవాదులు మా ఆర్య వైశ్య మిత్రునికి ఏకగ్రీవంగా అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యకుడిగా ఎన్నుకున్నందుకు న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలియ చేసారు , న్యాయవాదుల సంక్షేమానికి సురేష్ కుమార్ తప్పక కృషి చేస్తారని అన్నారు . అంకితభావంతో పని చేసి మంచి పేరు తెచుకోవాలని కోరారు. ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని అతనికి ఆర్యవైశ్య సోదరుల సహాయసహకారాలు తప్పక వుంటాయని తెలియజేసారు . వాసవి మాత జోగులాంబ అమ్మవారి అనుగ్రహ ఉండాలని పార్థించారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ



**అలంపూర్ మేజర్ న్యూస్:** వివేకానంద యూత్ ఆధ్వర్యంలో 300 మట్టి విగ్రహాలను శుక్రవారం రోజు ఆలయ సమీపంలోని మ్యూజియం ముందర ఆలయానికి వచ్చే భక్తులకు మట్టి విగ్రహాలను ఆలయ మాజీ కమిటీ చైర్మన్ ఏజి జితేందర్ గౌడ్ అందజేశారు. భక్తులు నేడు వినాయక పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలనే ఉపయోగించి వినాయక పూజలు చేయాలని జితేందర్ గౌడ్ ఈ సందర్భంగా భక్తులకు తెలిపారు. ప్లాస్టిక్ తో తయారు చేసిన విగ్రహాలను వాడవద్దని మట్టితో తయారు చేసిన విగ్రహాలని ఉపయోగించాలని వివేకానంద యూత్ అధ్యక్షుడు రజిని బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు సంజీవ నాయుడు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వైద్యుడు మానవతా దృష్టితో వైద్య సేవలందించాలి

- ప్రతి ప్రైవేటు క్లినిక్, ఆసుపత్రులలో, ల్యాబ్ లలో ధరల పట్టికను
- తప్పనిసరిగా డిస్ప్లే చేయాలి,
- డాక్టర్ స్వరాజ్యలక్ష్మి
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు తదితర ప్రబలుతున్నాయని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రిల సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారుప్రతి ఒక్క జ్వరము డెంగ్యూ కాదని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రిలలో అనుమానిత డెంగ్యూ వ్యాధిగ్రస్తులను దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి రక్తనమునాలను %ట%-టీ డయాగ్నస్టిక్ కు పంపించి ఎలిసా టెస్టులో డెంగ్యూ జ్వరంగా నిర్ధారించిన తర్వాత మాత్రమే ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ప్రైవేటు క్లినిక్, ఆసుపత్రులలో, ల్యాబ్ లలో ధరల పట్టికను తప్పనిసరిగా డిస్ప్లే చేయాలి, సేవలందిస్తున్న డాక్టర్ల పేర్లను, రిజిస్ట్రేషన్ నెంబర్ తో సహా రిసెప్షన్ కౌంటర్ దగ్గర ప్రదర్శించాలని సూచించారు. గర్భస్రావ చట్టం,పిసి%డ% పిఎన్డీటీ చట్టం అమలు తీరును గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %×హీూ% ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య గారు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాధిక, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రాజశేఖర్ డిప్యూటీ %ణవీఎూ% లు డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ తార సింగ్, డాక్టర్ భీమా నాయక్ జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసరావు, ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు, యాజమాన్యం, ల్యాబ్ టెక్నీషియన్స్ హాజరైనారు.

## విద్యా, వైజ్ఞానిక రంగాలలో ఉత్తమ ప్రతిభను కనబరచాలి

- అమరచింతలో గణిత, జ్ఞాన విజ్ఞానమేళ.
- అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి.



**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యా, వైజ్ఞానిక రంగాలలో ఉత్తమ ప్రతిభను కనపర్చాలని అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో గణిత, జ్ఞాన విజ్ఞానమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల రవీంద్రనాథ్ రెడ్డి హాజరై సరస్వతి శిశు మందిర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. శాస్త్రీయ రంగంలో భారతదేశం అగ్రస్థానంలో ఉండి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేటట్లు శాస్త్రజ్ఞులు ప్రయోగాలను చేస్తున్నారని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. గణిత, శాస్త్రీయ వైజ్ఞానిక రంగాలలో విద్యార్థుల మేధస్సు తో ఉత్తమ ప్రతిభను కనపరచాలని కోరారు. వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు గణిత, జ్ఞాన విజ్ఞాన మేళలో పాల్గొని వివిధ రకాలుగా ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ జ్ఞాన విజ్ఞాన మేళలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను ఎంఈఓ భాస్కర్ సింగ్ వీక్షించి చిన్నారుల యొక్క ప్రతిభ వివరాలను తెలుసుకున్నారు. అమరచింత పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సరస్వతీ శిశు మందిర్ లో ఏర్పాటు చేసిన జ్ఞాన విజ్ఞానమేళను వీక్షించారు. అనంతరం ఈ విజ్ఞాన మేళలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ భాస్కర్ సింగ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచారి లక్ష్మీ మాతాజీ, జిల్లా విబాగ్ సూర్యనారాయణ, ముఖ్య అతిథులు కమేట సౌజన్య లక్ష్మారెడ్డి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు తాటికొండ విజయ్, కార్యదర్శి ఉషన్న, ప్రబంధకారిని సభ్యులు మేర్వ రాజు, సత్యనారాయణ, యల్లా బాలస్వామి, సురేందర్, రాములు, విభాగ సందేశ్ రాజ్ మల్లేష్, పూర్వ విద్యార్థి న్యూ మారాలజిస్ట్ రమేష్ నాయక్, జన్ను నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో... నీట మునిగిన పంటలు... అయోమయంలో రైతులు

**ఆత్మకూర్,మేజర్ న్యూస్:** ఆత్మకూర్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు రైతుల ఆశలను నిలువునా ముంచాయి. వరదనీరు పోటెత్తడంతో పంటలు ముంపు బారిన పడి పూర్తి గా దెబ్బతిన్నాయి. కృష్ణ పరివాహక నది ప్రాంతంలోని మూలమల్ల, నందిమల్ల, జూరాల, ఆరేపల్లి, రేచింతల గ్రామాలతో పాటు లోతట్టుప్రాంతాల్లోని ఆత్మకూర్ పరమేశ్వర స్వామి చెరువు సమీపంలోని ఖానాపూర్ శివారు రైతుల పంట పొలాలలో వరి పైర్లు నీళ్లలోనే నానుతున్నాయి. పంట చేలను చూసి అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పుతెచ్చి పంటలకు పెట్టిన పెట్టుబడులు వర్షార్పణమయ్యాయని వాపోతున్నారు. మునిగిన పొలం, నీరు నిలిచిన చేలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కర్షకులు కోరుతున్నారు. ఖానాపూర్ గ్రామ సమీపంలో సుమారు 80 ఎకరంల వరి పంట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఈ పంటల సాగుకు రైతులు పెట్టిన రూ. లక్షల పెట్టుబడులు నష్టపోయి అప్పులు మాత్రమే మిగిలాయి. దీంతో రైతులు ప్రభుత్వం అందించే ఆపన్న హస్తం కోసం ఎదురు చూడడం తప్ప మరో దారి లేకపోయింది. ముఖ్యంగా వరి, పత్తి పంటలు నీట మునిగాయి. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## క్రైస్తవులకు కూడా కో ఆప్షన్ పదవి ఇవ్వాలి

- క్రిస్టియన్ జాయింట్ కమిటీ అధ్యక్షుడు రవికుమార్.




అచ్చంపేట మేజర్ న్యూస్ : అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన కో ఆప్షన్ సభ్యుల ఎంపికలో ముస్లిం మైనార్టీ వర్గంలో కో ఆప్షన్ మెంబర్ ఇచ్చారు అదేవిధంగా ఎస్టి వర్గానికి ఇచ్చారు. అదేవిధంగా క్రైస్తవులకు కూడా కో–ఆప్షన్ మెంబెర్ పదవి ఇవ్వాలని యునైటెడ్ ఇండియన్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో దాదాపుగా 35 వేల క్రైస్తవ ప్రజలు ఉన్నారని వారు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యు.ఐ.సీ జె.ఏ.సి చైర్మన్ జాన్ పాల్, నియోజకవర్గంలోని ప్రెసిడెంట్ కె. జాన్ సుందర్ రావు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు టి. మోషే, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. మల్లేష్, జనరల్ సెక్రెటరీ ఎం.అబ్రహం, కన్వీనర్. జీవన్ కుమార్ కొకన్వీనర్ యాకోబు, వైస్ ప్రెసిడెంట్,ఎం.బయన్న, ట్రెజరర్, సుజ్ఞానం, జాయింట్ సెక్రెటరీ క్రిస్టఫర్, స్పోక్ పర్సన్ ఆర్ వెంకటయ్య,మెంబర్స్ . బొల్లె .తిమోతి సంజీవ పదర. మండల చైర్మన్ పిన్నయ్య ,అమ్రాబాద్ మండల చైర్మన్ ఆనంద్,బల్మూరు చైర్మన్ కూరాకుల దేవదాస్, ఉప్పునుంతల చైర్మన్ జాన్ రామస్వామి,అచ్చంపేట చైర్మన్ డేవిడ్ రాజ్,లింగాల చైర్మన్ ఏలియా,చారగొండ చైర్మన్ జకరయ్య,వంగూరు మండల చైర్మన్ ఒలిగ ప్రేమ్ లు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించడంలో ప్రధాన పాత్ర క్రైస్తవులు పోషించారని దీన్ని పార్టీని గుర్తించాలని నియోజకవర్గంలోని క్రైస్తవులు కోరారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాలపేట పాఠశాల బాలికలు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం రమాకాంత్ తెలిపారు ఈనెల 10వ తేదీ నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి అసోసియేషన్ సబ్ జూనియర్ పోటీలకు బాలికలు ఎంపికైనట్లు తెలిపారు ఆగస్టు 20వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు కల్వకుర్తిలో నిర్వహించిన కోచింగ్ క్యాంప్లో లో అత్యంత ప్రతిభ కనబరిచిన 22 మంది బాలికల ను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని గోపాల్పేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల నుండి 9వ తరగతికి చెందిన శైలజ స్వరూప లు ఎంపికైనట్లు హెచ్ ఎం తెలిపారు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయ బృందం బాలికలకు అభినందించారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రుణపడి ఉంటాం – పామిరెడ్డిపల్లిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఆదుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి రుణపడి ఉంటామని మెరుగైన వైద్యం కోసం చేయూతనిచ్చిన ఎమ్మెల్యేను గుర్తుంచుకుంటామని వారు తెలిపారు. కొంటమోని ఎల్లమ్మకు రూ.10వేలు, మండ్ల శ్యామలమ్మకు రూ.6వేలు, మదిర సాయమ్మ కు రూ.12వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇందిరమ్మ లక్ష్మారెడ్డి, శ్రీశైలం, భాస్కర్ రెడ్డి, నరేష్, రాజు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్ ను పరామర్శించిన ప్రముఖులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్.** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తండ్రి జీ కృష్ణారెడ్డి గురువారం కన్నుమూశారు. శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ ఇంటికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి లు పరామర్శించి జి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, కళాశాల ఎకోక్లబ్, ఎన్ఎస్ఎస్, క్లైమేట్ స్మార్ట్ అన్ క్యాంపస్ క్లబ్ సంయుక్తంగా పర్యావరణ రహిత మట్టి గణపతి తయారు చేసే విధానాన్ని వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కరుణాకర్, డా. గణేష్, డా. నాగేందర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర విషపూరితమైన రసాయనిక పదార్థాలతో తయారు చేసి చెరువుల్లో వేయడం ద్వారా చెరువులో బ్రతికే జీవరాసులు తీవ్రంగా నష్టపోతున్నాయని, కావున విద్యార్థులందరు మట్టి విగ్రహాలని వినాయచవితి సందర్భంగా తయారు చేసుకొని ఆరాధించడం ద్వారా ప్రకృతిని కాపాడిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ రాధిక, జువాలజీ అధ్యాపకురాలు డాక్టర్. వెంకటేశ్వరమ్మ, మ్యాథమెటిక్ అధ్యాపకులు డా సత్యన్న, సత్యమ్మ, ప్రేమ్ కుమార్, హరినాథ్, ఏఓ. మగ్బుల్ అహ్మద్, భాస్కర్, పద్మ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో గురువులకు సన్మానం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను అవోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జడ్చర్ల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన సన్మానోత్సవంలో అవోపా అధ్యక్షులు ఎలిశెట్టి మురళీ కృష్ణ, కార్యదర్శి శివకుమార్, కోశాధికారి తిరుపతి మాట్లాడుతూ సమాజంలో పౌరులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని, అలాంటి వారిని సన్మానించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ఆవోపా నిర్వహించే ముందస్తు తరగతులకు ఎంతోమంది ఉపాధ్యాయులు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని.. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

## అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా



**పాలమూరు మేజర్ న్యూస్ :** అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మస్జిద్ ఆవరణలో వక్ఫ్ బిల్లు - 2024 వెనక్కి తీసుకోవాలి. ప్రజలకు బార్ కోడ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జహంగీర్ బాబా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ న్యూఢిల్లీ లోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ జాయింట్ సెక్రెటరీ మెయిల్ ద్వారా వినతి పత్రం పంపించామన్నారు. లోక్ సభలో కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విక్రయించిన ఆస్తుల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని, వక్ఫ్ ఆస్తులను కబ్జాదారుల నుంచి వక్ఫ్ బోర్డ్ కి అప్పగించాలని , 1947 కి ముందు దేశంలో ఉన్న అన్ని వక్ఫ్ఆస్తుల వివరాలు డిజిటల్ వెబ్‌సైట్ లో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైల్వే స్టేషన్ సమీపంలోని మసీద్ ఖతీబ్ మౌలానా,గులాం మొహమ్మద్ , సొసైటీ నాయకులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు బహుమతి ప్రధానం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో ని జామియా మసీదులో గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్త ఆచరించిన సద్గుణాల సదస్సులో ఉర్దూ మీడియం విద్యార్థులు పాల్గొని గజల్ నేతే షరీఫ్ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జామియా నిజ మియా ఉర్దూ యూనివర్సిటీ మౌలానా సమీర్ రెహమాన్, అల్తాఫ్ బేగ్, ఖాజా హుస్సేన్, రఫీ, కాశీం, అలీ, ఆఫీజ్, నవాజ్, తాజ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ అయిన రేషన్ డీలర్ స్థానాన్ని భర్తీ చేయండి




- **గత 15ఏళ్ల నుండి కొన్నూరులో ఒకే డీలర్‌తో రేషన్ వినియోగదారుల ఇబ్బందులు**
- **గతంలో ఉన్న ఒక జీపీ నుంచి మూడు గ్రామ పంచాయతీలుగా విడిపోయిన కొన్నూరు గ్రామం**
- **1132 రేషన్ కార్డులు ఉన్న ఒకే డీలర్**
- **అధికారుల నిర్లక్ష్యంతో రేషన్ డీలర్ నియామకానికి నోటిఫికేషన్ వేయని అధికారులు**
- **6ఎ కేసు పేరుతో 15 ఏళ్లుగా కాలయాపన**

మదనాపురం, మేజర్ న్యూస్ : మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉన్నప్పటికీ గత 15 ఏళ్ల క్రితం మొదటి రేషన్ షాపు డీలర్ అలివేలమ్మ చక్కెర , కిరోసిన్ పంపిణీని పక్కదారి పట్టించినట్లు 12-11-2009 రోజున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు 6ఎ కేసు నమోదు చేసి రేషన్ డీలర్ అలివేలమ్మను సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి గత 15 సంవత్సరాలు కావస్తున్న సస్పెండ్ అయినా రేషన్ డీలర్ స్థానంలో మరొకరిని నియమించకపోవడంతో రేషన్ వినియోగదారులు సకాలంలో రేషన్ అందక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇద్దరు రేషన్ డీలర్లు చేయాల్సిన పనిని ఒకే డీలర్‌తో పని చేయించడం వల్ల రేషన్ వినియోగదారులకు సకాలంలో సరుకులు అందడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 15 సంవత్సరాల నుంచి పలుమార్లు ఉమ్మడి జిల్లా , కొత్త జిల్లాల్లో సస్పెండ్ వారి స్థానాల్లో మరియు కొత్త రేషన్ డీలర్ల నియామకానికి ప్రభుత్వం సివిల్ సప్లయ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ కొన్నూరులో మాత్రం మొదటి రేషన్ డీలర్ భర్తీకి నోటిఫికేషన్ పడడం లేదు. గతంలో కొన్నూరు గ్రామ పంచాయతీ ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో కొన్నూరు గ్రామ పంచాయతీ ద్వారక నగరం, కొన్నూరు పెద్ద తండా లు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. కొన్నూరు తో పాటు మిగతా రెండు గ్రామ పంచాయతీలకు కలిపి దాదాపు 1132 రేషన్ కార్డులు ఉన్నప్పటికీ ఒకే ఒక రేషన్ డీలర్ తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు , రేషన్ వినియోగదారులు అంటున్నారు. అధికారులు స్పందించి తమకు కొత్త గ్రామ పంచాయతీలకు నూతన రేషన్ షాపులను మంజూరు చేయడంతో పాటు డీలర్లను నియమించాలని కోరుతున్నారు.



**- 6ఎ కేసు పేరుతో 15 ఏళ్లుగా కాలయాపన :** సివిల్ సప్లయ్ శాఖలో 6ఎ కేసు నమోదు అయినప్పటికీ అధికారుల విచారణను ఏడాదిలోపు పూర్తి చేసి సస్పెండ్ అయిన వారి స్థానంలో కొత్త రేషన్ డీలర్‌ను నియమించాలి కానీ అధికారులు అలా చేయడం లేదు. ఇటీవల వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున పెద్ద పెద్ద రైస్ మిల్లుల్లో కూడా పీడీఎస్ దందా చేసిన రైస్ మిల్లులపై 6 ఎ కేసులు నమోదు చేశారు. ఒకటి , రెండు సంవత్సరాలలో సంబధిత రైస్ మిల్లులకు వరి ధాన్యం కేటాయించకుండా గడువు అనంతరం రైస్ మిల్లులకు ధాన్యాన్ని కేటాయించే నిబంధనలు ఉన్నాయి. కానీ ఒక రేషన్ దుకాణం డీలర్ ను సస్పెండ్ విషయంలో ఎందుకు అధికారులు ఇంతకాలం సాగదీస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది.





- **సస్పెండ్ అయిన డీలర్‌ను స్థానంలో కొత్త వారిని నియమించాలి**
- **అమ్రు నాయక్ , మాజీ సర్పంచ్ , కొన్నూరు పెద్ద తండా**
- **కె. అనిత, ద్వారక నగరం మాజీ సర్పంచ్**

కొన్నూరు గ్రామ పంచాయతీలో గత 15 సంవత్సరాల క్రితం సస్పెండ్ అయినా 1వ రేషన్ షాపు డీలర్ స్థానంలో కొత్త వారిని నియమించేందుకు వనపర్తి సివిల్ సప్లయ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయాలని కొన్నూరు గ్రామ పెద్ద తండా పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ అమ్రు నాయక్ , ద్వారక నగరం తాజా మాజీ సర్పంచ్ కె. అనిత జిల్లా కలెక్టర్‌ను కోరారు. రెక్కాడితే కానీ డొక్కాడని గిరిజనులు రేషన్ కోసం నెలలో మొదటి రెండు వారాలు రేషన్ దుకాణం చుట్టు తిరగాల్సి వస్తుందని అధికారులు తమ గ్రామ పంచాయతీలోనే కొత్త రేషన్ షాపును మంజూరు చేసి డీలర్ ను నియమించాలని వారు కోరారు. కొన్నూరు తండా గ్రామ పంచాయతీ రేషన్ షాపుకు కిలో మీటరున్నర దూరంలో ఉండగా, ద్వారక నగరం గ్రామ పంచాయతీ రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటుందని, రేషన్ సరుకులను తెచ్చుకోవడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, రేషన్ లబ్దిదారులు వాపోయారు.

# మొబైల్ పోతే.. సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు. - రికవరీ చేసిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మొబైల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ సిబ్బంది రికవరీ చేసి అప్పగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా పరిధిలోని సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఎక్కువ మొబైల్స్ రికవరీ చేసిన ఐజ, గద్వాల్ టౌన్, గద్వాల రూరల్, శాంతి నగర్, గట్టు, ఆలంపూర్ పోలీస్ స్టేషన్ ల సిబ్బందిని తన జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనం కాని, పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 2332 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 1330 సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 849 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీ ఆర్బీ ఎస్సై రజిత, పోలీస్ సిబ్బంది ఆకాష్ , బీమేశ్, రఘునాథ రెడ్డి, వీరేష్,మస్తాన్, మహేశ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల ఆర్థిక సహాయం..!!



**శ్రీరంగాపూర్ :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన వడ్డె చంద్రయ్య ఆగస్టు 30వ తేదీ నాడు తన సొంత మట్టి ఇంటిలో నిద్రిస్తుండగా అకాల వర్షం కురవడంతో ఇంటి పైకప్పు కూలి మీద పడడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయము మండల కాంగ్రెస్ నాయకులు చేత తెలుసుకున్నటువంటి వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘా రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వడ్డె చంద్రయ్య కుమారుడు రాముడు తనవంతు ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్లడ్ జీవో నుండి... వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎంతో చొరవ తీసుకొని ప్రత్యేకంగా కలెక్టర్ తో మాట్లాడి చంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున అందవలసినటువంటి ఐదు లక్షల రూపాయలను ఈరోజు వడ్డె చంద్రయ్య కుమారుడు రాముడు బ్యాంకు ఖాతాలోకి వెయ్యడం జరిగింది. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ని తాటిపాముల గ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరిస్థితులను తెలుసుకొని వారికి ఈ విషయము చెప్పి మనోధైర్యాన్ని కల్పించమని ఎమ్మెల్యే మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. కాంగ్రెస్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మరియు తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డె చంద్రయ్య ఇంటికి చేరుకొని ఇట్టి విషయము వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వడ్డె చంద్రయ్య కుమారుడు రాముడు మాట్లాడుతూ మా కుటుంబం పై ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రభుత్వం నుండి మాకు అందవలసినటువంటి డబ్బులను త్వరగా వారం రోజులలోనే మాకు వచ్చేందుకు సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కు, కలెక్టర్ కు మరియు ఎమ్మార్వో కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు మరియు తాటిపాముల కాంగ్రెస్ నాయకులు బిజ్జే బొజ్జవెంకన్న, రాంచంద్రయ్య, రాముడు, చిన్న వెంకటయ్య మరియు మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏఐసీసీ సెక్రెటరీ సన్మానించిన ఏ,జి, మహేష్ గౌడ్



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కార్గే అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చత్తీస్గడ్ ఏఐసిసి కార్యదర్శి గా సంపత్ కుమార్ ను నియమించడం సంతోషకర విషయమని అలంపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ.జీ ,మహేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజు ఎర్రవల్లి చౌరస్తాలోని చత్తీస్గడ్ ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ను ఆయన సన్మానించారు. అలంపూర్ ప్రజలు చాలా సంతోషించదగ్గ విషయమని ఒక దళిత ముద్దుబిడ్డ కాంగ్రెస్ ఏఐసిసి చత్తీస్గడ్ సెక్రెటరీగా ఎన్నిక కావడం అలంపూర్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి ప్రకాష్, బాబు ,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాటిల్ల ఖరీదు.. స్నేహితుడి ప్రాణం..

## ★ స్నేహితులే దొంగలై.. ప్రాణం తీసుకున్న వైనం ★ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి వెల్లడి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః మద్యం బాటిల్ల కోసం స్నేహితుని ప్రాణం తీసిన ఘటన తాండూరు మండల పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాండూర్ డిజైన్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి వివరాల ఎవెల్లడించారు. పెదేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజుల క్రితం ఓ వ్యక్తి సు ద్ధ గనిలో అనుమానస్పదగా మృతి చెందాడు. ఈ విషయమే మృతుడు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్, రుద్రారం గ్రామానికి చెందిన నరేష్ లను అనుమానంతో అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో విచారించగా శ్రీకాంత్, నరేష్ లు ఇద్దరూ తరచుగా దొంగతనాలు చేస్తూ పలు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దొంగతనాలకు పాల్పడుతున్న వీరు రుద్రారం గ్రామానికి చెందిన రమేష్ తో స్నేహం చేసుకొని పలు దొంగతనాలకు పాల్పడ్డారు. ఒక కారులో కెమెరాను దొంగిలించగా , మరో దగ్గర కల్లు కాంపౌండ్ లో 13 లిక్కర్ క్వార్టర్ బాటిల్లను దొంగిలించారు. ఈ విధంగా దొంగతనాలకు పాల్పడుతున్న వీరు ఓ రోజు దొంగతనాల వాటాల కోసం గోపాల్‌పూర్ గ్రామ శివారులోని సుద్ధ గని వద్ద వాటాలను పంచుకునేందుకు సిద్ధమయ్యారు. వాటాలలో లిక్కర్ బాటిల్లో 13 ఉండగా అందులో చనిపోయిన వ్యక్తి రమేష్ కు ఆ ఇద్దరి స్నేహితుల మధ్య విభేదాలు రావడంతో గొడవకు దారితీసింది. దొంగతనం విషయంపై తనకు మద్యం సీసాలు ఎక్కువగా ఇవ్వకుంటే అందరికీ చెప్తానని స్నేహితులతో తగాదాకు దిగాడు. దీంతో ఇద్దరు స్నేహితులు శ్రీకాంత్ ,నరేష్ దొంగతనం బయటపెడతాడొఅని మద్యం మత్తులో రమేష్ ను బెల్టుతో గొంతుని నులిమి హత్య చేశారు. నిందితులు పోలీసుల విచారణలో ఇద్దరు హత్య చేసినట్లు ఒప్పుకొనగా , నిందితుల దగ్గర నుండి మద్యం సీసాలు, ఒక కెమెరా, హత్యకు ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేసును త్వరగా చేదించినందుకు డిఎస్పి పోలీసులను అభినందించారు. తాండూర్ రూరల్ సీఐ డి. అశోక్ పేద్దేమూల్ ఎస్సై గిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట పట్టిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ★ రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే
## ★ సమస్యల మొర పెట్టుకున్న జనం





తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః సమస్యల పరిష్కారం కోసం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బస్తీ బాట పట్టారు ఇందులో భాగంగానే శుక్రవారం నాడు తాండూరు టౌన్ లో నీ మల్ రెడ్డి పల్లి,గొల్లచెరువు, పాత తాండూరు తదితర ప్రాంతాలను పరిశీలించారు గొల్ల చెరువును, రోడ్లకు ఉన్నా బ్రిడ్జి లను, రోడ్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే చిలుక వాగు, గొల్ల చెరువు , ప్రాంతాలలో నెలకొని ఉన్న కబ్జాలకు ఫుల్ స్టాఫ్ పెడుతమని అన్నారు. అన్నీ సర్వేలు పూర్తి చేశాం అని ఇక పనులకు శ్రీకారం చుట్టాలి అని ఆయన అన్నారు. ప్రజలకు ఎవరూ ఇబ్బందులు కల్గించ వద్దు అని ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి ఛైర్మన్ బాల్ రెడ్డి, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు ధారసింగ్, కరణం పురుషోత్తం రావు,నర్సింహులు, ప్రభాకర్ గౌడ్, పలువురు కౌన్సిలర్స్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పీఆర్‌టియు రాజీలేని పోరాటం

## ★ఆమనగల్లు మండల నూతన కార్యవర్గ ఎన్నికలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం రాజీలేని పోరాటాలు సాగిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 4 డి.ఏలు, 50% పీఆర్‌సిను వెంటనే ప్రకటించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బస్టాండ్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టియు ఉపాధ్యాయసంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి పీఆర్‌టయు మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా పిఆర్‌టియు ఆమనగల్లు మండల అధ్యక్షులుగా ఎ.మల్లేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.మాధవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కె.భాస్కరరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎస్. మమత, కార్యదర్శిగా నల్‌రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు పాలక ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి పిఆర్‌టియు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు టి.వెంకట్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, నరోత్తమ్‌రెడ్డి, పద్మావతి, జంగయ్య, రాఘవేందర్, సుదర్శన్, చందర్ , లాలు, శంకర్, షహవర్, లలితా పరమేశ్వరి, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను మొగిలిగిద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి విజయ్ కుమార్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పాఠశాలకు వెళ్లి అక్కడి సమస్యలను పరిశీలించారు. వెంటనే పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని తన వేతనం నుంచి ఒక లక్ష రూపాయల నగదును అంధజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి పేదింటి బిడ్డ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## ★ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)ః వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండపాల వద్ద కరెంట్, లైటింగ్ వంటి వైర్ల దగ్గర జాగ్రత్తగా ఉంటూ ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని కలెక్టరు అన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

## ★మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి
## ★మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని మాజీ జడ్పీటిసి బొక్క జంగారెడ్డి కోరారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కందుకూరు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విఘ్నాలు తొలగించే వినాయకుని ఆశీస్సు లతో ప్రజలకు ఆయు రారోగ్యాలు, సుఖసంపదలు కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ మన పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ వినాయక చవితి పండుగను మట్టి గణపతులతో ఘనంగా జరుపుకుందామని అన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం
7 సెప్టెంబరు 2024

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన యాప చెట్టు పెద్ద చంద్రాయుడు (73) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం కింద ఐదు వేల రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కోన్ కి వెంకటేష్ కేతపల్లి వెంకటయ్య నాయకులు మేస్త్రి బాలయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి బాల పిరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బి శాంతయ్య తెలుగు బాలయ్య బండ భాస్కర్ వంకల్ రవి నాగరాజు కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు తదితరులున్నారు.

## ఎస్సీ హాస్టల్ నందు డ్రైడే కార్యక్రమం

**- వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి - ఎంపిడిఓ రమణారావు**



**చిన్నంబావి మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్, వనపర్తి ఆదేశాలను అనుసరించి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండలం నందు కొప్పునూరు గ్రామంలో ఎస్సీ హాస్టల్ నందు డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. హాస్టల్ నందు పరిసరాలు అన్నీ కూడా పరిశీలించి వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బందికి సూచించడం జరిగినది... మరియు హాస్టల్ నందు దోమల బెడద లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు జ్వరాలు వచ్చిన వెంటనే సరైన పరీక్షలు నిర్వహించి చికిత్స చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణారావు, ఎంపిఓ రామస్వామి , పంచాయితీ సెక్రటరీ, ఆశావర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఈశ్వర చారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు శుక్రవారం అభినందనలు తెలుపుతూ శాలువా కప్పిసన్మానించారు సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు గద్దె రాములు గుత్తా అశోక్ రెడ్డి ఎం శివ మునీంద్ర తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పురపాలక ప్రత్యేక అధికారి లక్ష్మప్ప.**



**అమరచింత, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్యశాఖ జిల్లా ఉప సంచాలకులు, అమరచింత పురపాలక ప్రత్యేక అధికారి లక్ష్మప్ప కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మప్ప మాట్లాడుతూ మునిసిపాలిటీలోని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటిలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పారదోసి శుభ్రపరుచుకోవాలని కోరారు. చెత్తాచెదారం మున్సిపాలిటీ ఏర్పాటుచేసిన చెత్త వాహనంలో వేయాలని ప్రజలకు సూచించారు. మురుగు కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ను, స్ప్రే చేస్తూ మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నూరుల్ నజీబ్, చైర్ పర్సన్ వి. మంగమ్మ, మెడికల్ ఆఫీసర్ నందకిషోర్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమిని కబ్జా చేశారని తాసిల్దార్ కు ఫిర్యాదు



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ రెవెన్యూ శివారులోని తమ భూమిని కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్ చేశారని ఆరోపిస్తూ శుక్రవారం బాధిత రైతులు స్థానిక తాసిల్దార్ రాజు వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు శివారులోని సర్వే నంబరు 221లోని పదకొండు మంది రైతులకు చెందిన 3.06 ఎకరముల తమ భూమిని మాజీ సర్పంచ్ దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాల్సిందిగా వారు ఈ సందర్భంగా తహసిల్దార్ను కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో దండు రామకృష్ణ, దండు శ్రీనివాసులు, దండు లక్ష్మి, దండు సంతోషమ్మ, దండు భగవంతు, చెట్ల శ్రీనివాసులు, చెట్ల చంద్రమ్మ, చెట్ల వెంకటన్న, చెట్ల రవి, చెట్ల జమ్ములు, చెట్ల కుమార్ లు ఉన్నారు.

## యూనిట్ల గుర్తింపును త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహిళా శక్తి పథకం కింద యూనిట్ల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. అలాగే పట్టణ ప్రాంత మహిళా సంఘాలు ఇంకా బాగా పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. శుక్రవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మహబూబ్ నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని పట్టణ ప్రాంత మహిళా సంఘాల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని విషయాలపట్ల మహిళా సంఘాలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,అంతర్గత రుణాలు,పొదుపు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు .సంఘాలలో కొత్తవారిని సభ్యులుగా చేర్పించడం, ఎక్కువ గ్రూపులు ఏర్పాటు చేయడం వంటి వాటిపై సి ఓ లు,ఆర్పీలు శిక్షణ ఇవ్వాలని అన్నారు .మహిళా సంఘాలు ప్రత్యేకించి ఆర్పీలు పనితీరును మెరుగుపరుచుకోవాలని చెప్పారు. మహిళా శక్తి పథకం కింద ఎక్కువ యూనిట్ల ను గుర్తించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శక్తి పథకం కింద యూనిట్లు గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడమే కాకుండా, సంఘాలు చురుకుగా పని చేయాలని చెప్పారు. తరచూ సమావేశాలు నిర్వహించుకోవడమే కాకుండా, కొత్త కొత్త విషయాలను సభ్యులకు తెలియజేయాలని ,కొత్త సంఘాల ఏర్పాటుతోపాటు, శిక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తే పట్టణ ప్రాంత మహిళా సంఘాలు బలోపేతం అవుతాయని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర్ ,జడ్చర్ల, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్లు మహేశ్వర్ రెడ్డి ,రాజయ్య, సురేందర్ రెడ్డి ,మెప్మా ఇంచార్జ్ పిడి సురేందర్ రెడ్డి, సీవోలు, ఆర్పీలు ఫెడరేషన్ సభ్యులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా మెప్మా పీడీ సురేందర్ రెడ్డి పట్టణ ప్రాంత మహిళా సంఘాలు, సభ్యులు, గ్రూపులు, తదితర అంశాలను వివరించారు.

## బడిబాట విడిచి పొలం బాట పడుతున్న విద్యార్థులు

**- కలెక్టర్ ఆదేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బడి విడిచి పొలం బాట పడుతున్నారు ఎక్కువ రోజులు రాని వారిని ప్రత్యేక దృష్టిసారించి పొలం వద్దకు ఉపాధ్యాయులను పంపించి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలోని పాఠశాల విద్యార్థులు ఎవరైతే పత్తి కూలికి వెళుతూ పాఠశాలకు లాంగ్ ఆబ్సెంటీ గా ఉన్నారో వారిని గుర్తించి కౌన్సిలింగ్ చేయమని సెప్టెంబర్ మూడవ తేదీన కలెక్టరేట్ లో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో తెలుపగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు కాంప్లెక్స్ సిఆర్పి అజాం పాష జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ప్రత్యేక అధికారి నవీన్ పోలీస్ ఫోర్స్ తో పత్తి పొలాల దగ్గరికి వెళ్లి పాఠశాలలో చదివే పిల్లలు విద్యను అభ్యసించాలని పనిచేయడం తగదనీ హితవు పలికి పాఠశాలకు రావడానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించడం జరిగింది అని పాఠశాల ఇంఛార్జి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ఎటు తేలని కొత్తకోట వడ్ల లారీల వ్యవహారం..!

**- నారాయణపేట డీఎస్వో ను విచారణ నివేదికను కోరిన వనపర్తి సివిల్ సప్లయ్ అధికారులు**

**- సీసీఎస్ పోలీసులకు పట్టుబడడంతో అనేక మలుపులు తిరుగుతున్న ఇష్యూ**





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పామాపురం సమీపంలో ఈనెల 4వ తేదీన వనపర్తి సీసీఎస్ పోలీసులకు పట్టుబడిన వడ్ల లారీల వ్యవహారం ఎటు తేలడం లేదు. ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామంలో గల రైస్ మిల్లులో ప్రభుత్వం ఇచ్చిన వడ్లను లారీల్లో లోడ్ చేసి రాయచూర్ కు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అక్కడ నిఘా ఉంచి పట్టుకున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే వడ్ల లారీలకు సంబంధించిన యజమానులు వరి ధాన్యం వ్యాపారులు కొత్త డ్రామాకు తెర లేపి ఈ కేసు నుంచి బయట పడేందుకు నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తుంది. నారాయణపేట జిల్లా కోస్గి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు వ్యాపారులు చెబుతుండగా లారీలు పట్టుబడిన స్థలం మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. కోస్గిలో వడ్లు లోడ్ చేసుకున్న లారీలు జాతీయ రహదారి మీదుగా రావాల్సి ఉంటుంది కానీ పామాపురం లో ఎందుకు పట్టుబడ్డాయనే ప్రశ్న ఇక్కడ సందిగ్ధంగా మారింది. వనపర్తి సివిల్ సప్లయ్ అధికారులకు కొత్తకోట ఎస్ ఐ సమాచారం ఇవ్వడంతో ఎన్ఫోర్స్మెంట్ డీటీ లు నందకిషోర్, వేణు నాయుడు లు కొత్తకోట పోలీస్ స్టేషన్లో లారీలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి నారాయణ పేట జిల్లా పౌరసరఫరాల అధికారి కి విచారణ చేసి తమకు వివరాలు ఇవ్వాలని అంత వరకు కొత్తకోట పోలీసుల కస్టడీలోనే వరిధాన్యం లారీలు ఉంటాయని ఎన్ఫోర్స్మెంట్ డీటీలు తెలిపారు.

## గోపాలపేట మండలంలో భారీ వర్షం 42. 15 మిల్లీమీటర్లు నమోదు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది దీంతో చెరువులు కుంటలు నిండి వాగులు పారుతున్నాయి మండల పరిధిలోని పలికే పహాడ్ శివారులో ఉన్న మొగోళ్ల చెరువు దగ్గర అలుగు ఉధృతంగా నీరు పెరిగి వరి పంటల పొలాలపై ప్రవహించింది దీంతో వందల ఎకరాలు వరి పైరు నీటిలో మునిగిపోయింది మండలంలో చెరువులు కుంటలు నిండి వాగులు ఉధృతంగా సాగాయి అంతేగాక చాలా ఎకరాల్లో వరి పంట పొలాలు నీటితో మునిగిపోయాయి ఇసుక మేటలు గా ఉండిపోయాయి దీంతో రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయారు 42.15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ట్లు తాసిల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు.

## వనపర్తిలో రేషన్ బియ్యం పట్టివేత - కేసు నమోదు

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని కేడీఆర్ నగర్లో గల ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో



సీసీఎస్ పోలీసులు ఈనెల 4వ తేదీన రాత్రి ఓ ఇంటిపై దాడి చేసి 6 క్వింటాళ్ల 30 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేడీఆర్ నగర్లోని సరస్వతి శిశు మందిర్ సమీపంలోని కోల అశోక్ అనే యువకుడు రేషన్ బియ్యం దందా చేస్తుండడంపై పలు ఫిర్యాదులు రావడంతో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. పట్టణ పోలీసులకు అప్పగించడంతో ఎస్ఐ జయన్న సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎన్ఫోర్స్మెంట్ డీటీ నందకిషోర్ రేషన్ బియ్యంగా నిర్ధారించి కోల అశోక్పై 6 ఎ కేసు నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ తెలిపారు. దాడుల్లో సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, కానిస్టేబుల్ సమరసింహారెడ్డి లు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757